వర్షానికి నేలకొరిగిన చెట్టు

వేపాడ: కొండగంగుబూడి గ్రామంలో కురిసిన వర్షానికి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రహరీని ఆనుకుని ఉన్న వృక్షం కూలిపోయింది. దీంతో విద్యుత్ స్తంభం కూడా నేల కూలింది. ఎటువంటి నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కొనసాగుతున్న యూరియా కష్టాలు



గుర్లలో ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

గుర్ల: మండలంలోని రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. యూరియా స్లిప్‌ల కోసం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయానికి రైతులు వెళ్లినా.. ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఆందోళనకు దిగారు. విజయనగరం, చీపురుపల్లి ప్రధాన రహదారిపై కాసేపు నిరసన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోవడంలో విఫలమైన కూటమి ప్రభుత్వ తీరుపై నాగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులకు పోలీసులు నచ్చజెప్పి పంపించేశారు. మండలంలోని గుర్ల, కెల్ల, జమ్ము, చోడవరం, నడుపూరు రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తహసీల్దార్ ఆదిలక్ష్మి తెలిపారు.

వైద్య శిబిరం రేపు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడి మండలంలోని కోనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం కోనూరులో మెగా మెడికల్ క్యాంపు జరగనుందని పీహెచ్‌సీ వైద్యాధికారిణి సీహెచ్ రమణి తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దీన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్మికుల నిరాహార దీక్ష

చీపురుపల్లి రూరల్ (గరివిడి):

గరివిడి మండలంలోని దేవాడ మైన్స్, గుర్ల మండలంలోని సదానందపురం మైన్స్ లీజులను పునరుద్ధరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆద్వర్యంలో మంగళవారం డీఎఫ్ఎన్‌లో కార్మికులు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టివి.రమణ,జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.గౌరినాయుడు, గౌరవ అధ్యక్షుడు జె.విశ్వనాధరాజు, యూనియన్ నాయకులు అప్పలనాయుడు, సన్యాసినాయుడు, పాపినాయుడు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.